| మార్కు సువార్త 16వ అధ్యాయము | | Mark Chapter 16 |
|---|---|---|
| విశ్రాంతి దినము గడచి పోగానే మగ్దలేనే మరియయు యాకోబు తల్లియైన మరియయు సలోమేయు వచ్చి ఆయనకు పూయవలెనని సుగంధ ద్రవ్యములు కొనిరి. | 1 | And when the sabbath was past, Mary Magdalene, and Mary the mother of James, and Salome, had bought sweet spices, that they might come and anoint him. |
| వారు ఆదివారమున పెందలకడనే (లేచి బయలుదేరి) సూర్యోదయమైనప్పుడు సమాధి యొద్దకు వచ్చుచుండగా. | 2 | And very early in the morning the **first day of the week**, they came unto the sepulchre at the rising of the sun. |
| సమాధి ద్వారము నుండి మన కొరకు ఆ రాయి ఎవడు పొర్లించునని ఒకరితో నొకరు చెప్పుకొనుచుండిరి | 3 | And they said among themselves, Who shall roll us away the stone from the door of the sepulchre? |
| వారు వచ్చి కన్నులెత్తి చూడగా రాయి పొర్లింపబడి యుండుట చూచిరి, ఆ రాయి ఎంతో పెద్దది | 4 | And when they looked, they saw that the stone was rolled away: for it was very great. |
| అప్పుడు వారు సమాధిలో ప్రవేశించి తెల్లని నిలువుటంగీ ధరించుకొని యున్న ఒక పడుచువాడు కుడివైపున కూర్చుండి యుండుట చూచి మిగుల కలవర పడిరి. | 5 | And entering into the sepulchre, they saw a **young man** sitting on the right side, clothed in a long white garment; and they were affrighted. Matt 28:2, Luke 24:4, John 20:12 |
| అందుకతడు-కలవర పడకుడి, సిలువ వేయబడిన నజరేయుడైన యేసును మీరు వెదకుచున్నారు ఆయన లేచియున్నాడు ఇక్కడ లేడు వారు ఆయన ఉంచిన స్థలము చూడుడి. | 6 | And he saith unto them, Be not affrighted: Ye seek Jesus of Nazareth, which was crucified: he is risen; he is not here: behold the place where they laid him. |
| మీరు వెళ్లి ఆయన మీ కంటె ముందుగా గలిలయలోనికి వెళ్ళుచున్నాడనియు ఆయన మీతో చెప్పినట్టు అక్కడ మీరు ఆయనను చూతురనియు ఆయన శిష్యులతోను పేతురుతోను చెప్పుడనెను. | 7 | But go your way, tell his disciples and Peter that he **goeth** before you into Galilee: there shall ye see him, as he said unto you. Matt 26:32, Matt 28:7 |
| వారు బయటకు వచ్చి, విస్మయమొంది వణకుచు సమాధియొద్ద నుండి పారిపోయిరి. వారు భయపడినందున ఎవనితో నేమియు చెప్పలేదు. | 8 | And they went out quickly, and fled from the sepulchre; for they trembled and were amazed: neither said they any thing to any man; for they were afraid. |
| అదివారము తెల్లవారినప్పుడు యేసు లేచి, తాను ఏడు దయ్యములు వెళ్ళగొట్టిన మగ్దలేనే మరియకు మొదట కనబడెను | 9 | Now when Jesus was risen early the **first day of the week**, he **appeared** first to Mary Magdalene, out of whom he had cast seven devils. Matt 28:9, John 20:14 |
| ఆయనతో ఉండిన వారు దుఃఖపడి యేడ్చుచుండగా ఆమె వెళ్ళి ఆ సంగతి వారికి తెలియజేసెను. | 10 | And she went and told them that had been with him, as they mourned and wept. |
| గాని, ఆయన బ్రతికి యున్నా డనియు ఆమెకు కనబడెననియు వారు విని నమ్మకపోయిరి | 11 | And they, when they had heard that he was alive, and had been seen of her, believed not. |
| ఆ తరువాత వారిలో ఇద్దరు ఒక పల్లెటూరికి నడచి పోవు చుండగా, ఆయన మారురూపము గలవాడై వారికి ప్రత్యక్ష మాయెను. | 12 | After that he appeared in another form unto two of them, as they walked, and went into the country. |
| వారు వెళ్ళి తక్కిన వారికి ఆ సంగతి తెలియజేసిరి గాని, వారు వీరి మాటనైనను నమ్మకపోయిరి. | 13 | And they went and told it unto the residue: neither believed they them. |
| పిమ్మట పదునొకండు మంది శిష్యులు భోజనమునకు కూర్చున్న ప్పుడు ఆయన వారికి ప్రత్యక్షమై, తాను లేచిన తరువాత తన్ను చూచిన వారి మాట నమ్మనందున వారి అపనమ్మిక నిమిత్త మును హృదయ కాఠిన్యము నిమిత్తమును వారిని గద్దించెను | 14 | Afterward he appeared unto the eleven as they sat at meat, and upbraided them with their unbelief and hardness of heart, because they believed not them which had seen him after he was risen. |
| మరియు “మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి | 15 | And he said unto them, *Go ye into all the world, and preach the gospel to every creature.* |
| నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింపబడును. | 16 | *He that believeth and is baptized shall be saved; but he that believeth not shall be damned.* |
| నమ్మినవారి వలన ఈ సూచక క్రియలు కనబడును, ఏవనగా, నా | 17 | *And these signs shall follow them that believe; In my name shall they cast out devils; they shall speak with new tongues;* |

| | | |
|---|---|---|
| నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు క్రొత్త భాషలు మాటలాడుదురు. | | |
| పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచి నప్పుడు వారు స్వస్థత నొందుదురు" అని వారితో చెప్పెను. | **18** | *They shall take up serpents; and if they drink any deadly thing, it shall not hurt them; they shall lay hands on the sick, and they shall* ***recover****.* 1st Cor 12:9 |
| ఇలాగు ప్రభువైన యేసు వారితో మాటలాడిన తరువాత పరలోకమునకు చేర్చుకొనబడి దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడయ్యెను. | **19** | So then after the Lord had spoken unto them, he was received up into heaven, and sat on the right hand of God. |
| వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి, ప్రభువు వారికి సహకారుడైయుండి, వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచు చుండెను. ఆమేన్. | **20** | And they went forth, and preached every where, the Lord working with them, and confirming the word with signs following. Amen. |